నేటి దినపత్రిక
సూర్య
సోమవారం 19 ఫిబ్రవరి 2024 పేజీలు 8
పల్నాడు జిల్లా

- గత ఎన్నికల కంటే డబల్ ఖర్చు
- ఓటర్లు, ద్వితీయ, తృతీయశ్రేణి నేతల వ్యయం
- ప్రచారం, నేతలకు నజరానాలు,గిప్టులు
- మందు, ప్రచార సామాగ్రి, సభలుకు వ్యయం
- ఒక్కొక్క అభ్యర్ధికి రూ.50 కోట్లు అంచనా

## వచ్చే ఎన్నికల ఖర్చులతో..

# నేతల్లో టెన్షన్

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా



రాజకీయాలు చూడటానికి రాజకీయ సింహాసంలో ఊరేగినట్లుగా కనిపిస్తోంది. అధికార దర్పంతో అందరితో సలాంలు కొట్టిచ్చుకోవచ్చన్న భావన ఉంటుంది. అయితే దాని అంతరాలలోకి వెలితే కాని దానిలోని లోటుపాట్లు అర్ధం కావు. పరిస్థితి ఎలా ఉంటుంది అంటే కోర్టులో ఓడినోడు అక్కడే ఏడిస్తే..గెలిచినోడు ఇంటికి వెళ్ళి ఏడుస్తాడన్న విధంగా ఉంటుంది. కొర్టులలో లక్షఉ వెచ్చిస్తే.. రాజకీయాలలో గెలుపు ఓటముల తేడా లేకుండా అధికార,ప్రతిపక్ష అభ్యర్ధులిద్దరు ఒకే విధంగా ఖర్చు చేయాల్సిందే. గతానికి నేటికి ఎన్నికల ఖర్చులలో అనేక వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి.దేశంలో ఎన్నికల ప్రక్రియ మొదలైన నాటి నుంచి నేటి వరకు జరిగిన అనేక ఎన్నికల ఖర్చు నానాటికి పెరుగుతూ వస్తోంది.గతంలో కంటే భిన్నంగా సాగుతోన్న ఎన్నికల వ్యయం నిబంధనల పరంగా ఒకటి ఉంటే అంతర్ఘతంగా దానికి పదింతలు ఉంటుందంటే అతిశయోక్తి కాదు. ఒకప్పుడు అభ్యర్ధుల త్యాఅగనిరతిని,మంచివ్యక్తులను ఎన్నుకున్న ప్రజలు నేడు ఎవరు ఎక్కువగా ఓటుకు ఇస్తారో వారికే ఓటు వేస్తామన్న స్థాయికి వ్యవస్థ దిగజారింది అంటే అతిశయోక్తి కాదు.

ఈ విషయంలో ప్రభుత్వం కూడా అనేక చర్యలు తీసుకుంటున్నా ఓటర్లు తమ ఓటుకు డబ్బు తీసుకుంటూనే ఉన్నారు.ఇదిలావుండగా, వివిధ పార్టీల తరుపున ఎమ్మెల్యే అభ్యర్ధిగా టిక్కెట్ తెచ్చుకున్న నేతలు సుమారు రూ. 50 కోట్ల వరకు ఖర్చు చేయాలన్న నిబంధన విధించి మేము పెట్టుకుంటామని చెప్పిన నేతలకే టిక్కెట్లు ఇస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. కులరక్కిసి తరిమి వేయాల్సిన పార్టీల అధినేతలు వాటిన పెంచి పోషిస్తున్నారన్న భావన కూడా వ్యక్తమవుతోంది. అదే విధంగా టిక్కెట్లు ఇచ్చే విధానాన్ని బట్టి కూడా అర్ధం అవుతోంది.పరిస్థితులు ఎలా ఉన్నాయంటే డబ్బు లేనిదే టిక్కెట్లు వచ్చే పరిస్థితి నేటి రాజకీయ వ్యవస్థలో లేదన్న భావన సర్వత్రా వ్యక్తమవుతోంది. రూ. 50 కోట్లు ఖర్చు చేసి నెగ్గిన నేతలు నిజాయితీగా ఎలా ఉంటారన్న భావన కూడా ఓటర్ల లో వ్యక్తం కాకపోవడం విచారకరం. ఓటు మిగతా 3వ పేజీలో



# బాల్య వివాహాలను నిర్మూలించాలి

## -బాల్య వివాహాల నిరోధక కమిటీ చైర్మన్‌లుగా గ్రామ సర్పంచులు

నరసరావుపేట మేజర్ న్యూస్

జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్న కారణంగా ఆడబిడ్డలు మృత్యువాత పడుతున్నారు. చదువుకోకపోవడం, అవగాహన లోపం వల్ల చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవటం కారణంగా అనేక ఆరోగ్య సమస్యలకు మహిళలు గురవుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెచ్చినా వాటిని అమలు చేయాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం వల్ల బాల్యవివాహాలను ఆపలేకపోతున్నారు.
చట్టం ఏం చెప్తుంది అంటే బాల్య వివాహల నిషేధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు జరిపినట్లైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా బాల్య వివాహానికి హాజరైనవారికి రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా విధిస్తారు. జీవో 31 ప్రకారం గ్రామస్థాయిలో బాల్య వివాహాల నిరోధక కమిటీలకు చైర్మన్ గా ఉన్న గ్రామ సర్పంచులు బాల్య వివాహాలు జరగకుండా ప్రధాన పాత్ర పోషించాలి . వీళ్లు గ్రామాల్లో అవగాహన కలిగించాలి.ఫోక్సో చట్టం ప్రకారం 14 సంవత్సరాల లోపు మైనర్ బాలికను పెండ్లి చేసుకున్న మేజర్ వరుడికి 20 సంవత్సరాలు,16-18 సంవత్సరాలు లోపు మైనర్ బాలికను పెళ్లి చేసుకున్న వరుడికి 10 సంవత్సరాలు కఠినగార జైలు శిక్ష విధించబడుతుంది .

**బాల్యవివాహాల నిషేధ చట్టం 2006 ప్రకారం అమ్మాయి వయసు 18 సంవత్సరాలు అబ్బాయి వయసు 21 సంవత్సరాలు వెళ్ళిన తర్వాతే వివాహాలు తీసుకోవాలి. జీవో నెంబర్ 31 ప్రకారం బాల్యవివాహాల నిరోధక కమిటీ చైర్మన్ లుగా సర్పంచులు ఉన్నారు. వీళ్లు ఆ మండలాల్లో బాల్య వివాహాలు జరక్కుండా చూడాలి. ఎక్కడా ఈ విధమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. కనీసం సర్పంచుల దగ్గర బాల్య వివాహాలకు సంబంధించిన గణాం కాలు కూడా లేవు.**

**బాలికల శాతం తగ్గుదల**

2001 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఆరు ఏళ్ల లోపు చిన్నారుల్లో ప్రతి 1,000 మంది బాలురకు 959 మంది బాలికలు ఉన్నారు. అదే 2011 కి వచ్చేసరికి ఆ సంఖ్య 945 కు తగ్గింది. పల్నాడు జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతు న్నాయి. దీనికి నిరక్షరాస్యత పేదరికం ఆరోగ్యం పై అవగాహన లేమి ప్రధాన కారణాలని జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వెల్లడించింది. ఉమ్మడి జిల్లాలో 2019లో 23 మంది బాల్యవివాహాలు నమోదైతే 2020లో 34 మంది, 2021లో 37 మంది, 2022లో 34 మంది, నమోదయ్యాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ఐదు ప్రకారం 15 నుంచి 19 ఏళ్లలోపు గర్భం దాల్చుతున్నవారు ఉమ్మడి జిల్లాలో 20.7శాతం గా ఉన్నారు. చిన్న వయసులో వివాహంతో బాలికలకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. రక్తహీనత సమస్యను ప్రధానంగా అమ్మాయిలు ఎదుర్కొంటున్నారు. 10 నుంచి 19 ఏళ్లలోపు వారిలో ఈ సమస్య జిల్లాలో ఎక్కువగా ఉంది. 62 శాతం మందిలో రక్తహీనత సమస్యను వైద్య ఆరోగ్యశాఖ గుర్తించింది. బాలికల్లో హిమోగ్లోబిన్ శాతం పెంచేందుకు పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ ఎక్కడా లేనివిధంగా హిమోగ్లోబిన్ గుర్తింపు కార్డులు ప్రవేశ పెట్టారు. ఈ క్రమంలోనే జిల్లా వ్యాప్తంగా కిశోర బాలికలలో ఎనీమియా శాతం తగ్గించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, అంగన్ వాడీ, ఆశ వర్కర్లు ఈ పనిలో భాగస్వాములై పని చేస్తున్నారన్నారు. ఈ ఏడాది ఆగస్టులోనే బాలికల్లో రక్తహీనత శాతం తగ్గించేందుకు, సమయుతమై పని చేస్తున్నామని మిగతా 3వ పేజీలో

## అనారోగ్యానికి గురైన వైకాపా కార్యకర్తలను పరామర్శించిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్
నియోజకవర్గ పరిధిలోని అచ్చంపేట మండలం లోని వివిధ గ్రామాలకు చెంది అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైసీపీ కార్యకర్తలను పెద్దకూరపాడు శాసనసభ్యులు శంకర్రావు ఆదివారం పరామర్శించారు. అచ్చంపేట మండలం తాడువాయి ,మాదిపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 1.బయ్యవరపు గురవయ్య ,2.షేక్ జాన్ సైదా మనవరాలు సునియా,3.పొడిమిల మహేంద్ర, 4.షేక్ బాల్ సైదా, ఇటీవల వివిధ అనారోగ్య కారణాలతో హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఈరోజు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## 38వ వార్డు కు చెందిన షేక్ సిలార్ మృతి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
పట్టణంలో 38వ వార్డుకు చెందిన షేక్ సుభాని గభాపెదనాన్న షేక్ సిలార్ అనారోగ్యం కారణంగా ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆదేశాల మేరకు వారి అన్నగారైన మల్లెల కోటేశ్వరావు వార్డులోని వారి నివాసానికి వెళ్లి సిలార్ పార్థివదేహం వద్ద నివాళు లర్పించారు. సిలార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ జిలానీ, బాషా, బొంత రమణయ్య, తులం గోవిందు, తులం శివప్రసాద్, మిరియాల సురేష్, యాదాల శ్రీను, చంటి తదితరులు సిలార్ పార్థివదేహానికి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## జూపూడి ప్రభాకర్ వ్యాఖ్యలు సిగ్గుచేటు



నరసరావుపేట, మేజర్‌న్యూస్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ శనివారం మచిలీపట్నంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తేదేపా ప్రభుత్వంలో విదేశీ విద్యకు 15లక్షలు మాత్రమే ఇచ్చేవారని ఇప్పుడు వైకాపా ప్రభుత్వంలో విదేశీ విద్యకు 50 లక్షలకు పైగా ఇస్తున్నామని ఇంత ఎక్కువ మొత్తం విదేశీ విద్యకు కేటాయిస్తున్నందున అంబేద్కర్ పేరు తీసేసి జగన్ పేరును పెట్టినా ఆనందమేనని జూపూడి ప్రభాకర్ మాట్లాడటం సిగ్గు చేటని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గోదా రమేష్ కుమార్ అన్నారు.ఈరోజు రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులోని అంబేద్కర్ నగర్ లోని డీబీహెచ్ పీయస్ కార్యాలయంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచ మేధావిగా పేరుగాంచిన అంబేద్కర్ కు నేరచరిత్ర కలిగిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని అటువంటి వ్యక్తుల్ని ప్రపంచ మేధావి,భారత రత్న,నవ భారత రాజ్యాంగ నిర్మాత డా?బి.ఆర్ .అంబేద్కర్ గారితో పోల్చటమేమిటని రమేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వైకాపా అధిష్టానం మెప్పుకోసం అంబేద్కర్ గారితో ఎవరినైనా పోలిస్తే సహించేది లేదని తక్షణమే అంబేద్కర్ వాదులకు,దళిత బహుజనులకు ఆంధ్రప్రదేశ్ న్యాయ సలహాదారు జూపూడి ప్రభాకర్ క్షమాపణలు చెప్పి విజయవాడలో ఉన్న అంబేద్కర్ 125అడుగుల విగ్రహం వద్ద అంబేద్కర్ కాళ్ళు పట్టుకొని క్షమాపణలు చెప్పాలని రమేష్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డీబీహెచ్ పీయస్ నాయకులు సతీష్ కుమార్,మస్తాన్ పాల్గొన్నారు.

# ప్రజా సేవకై విద్యావంతులైన యువతకు అవకాశం ఇవ్వండి

**జేబీపీ జిల్లా అధ్యక్షుడు జొన్నలగడ్డ**



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
రాజకీయాల్లో మార్పు రావాలంటే డబ్బు, హోదా ఉన్నవారికి అధికారం ఇవ్వటం కాదు... విద్యావంతులైన యువత, ప్రజా సేవచేసే వారికి అవకాశం ఇవ్వాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ అభ్యర్థించాడు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రాత్రి పల్నాడు జిల్లా, సత్తెనపల్లి మండలం, నందిగం గ్రామంలో ఆయన పర్యటించి మాట్లాడారు. రూ.5 జామకాయ కొనడానికి బండంత ఏరుతామే కానీ.., ఐదు సంవత్సరాలు మనల్ని పాలించే నాయకుడ్ని ఎన్నుకునేటప్పుడు అభ్యర్థి సామర్థ్యం, నిజాయితీ తదితర అంశాలను ఐదు నిమిషాలు కూడా ఆలోచించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు ఇప్పటికీ నేటి రాజకీయ నాయకులు దళిత, బహుజనులకు కుడూ... గూడు ....గుడ్డ ఇస్తే చాలన్నట్లుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. మనకు కావలసింది కూడు... గుడ్డ తో పాటు విద్య, వైద్యం, ఉపాధే కాకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కావాలన్నారు. మన ఓటు మన పాలన తో ఆదిశగా జైభీమ్ రావ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్, నేను పాటుపడుతామని ఆయన హామీ ఇచ్చారు. సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గా జొన్నలగడ్డ విజయ్ కుమార్ అనే నేను పోటీ చేస్తున్నానని పార్టీ ని, నన్ను ఆదరించాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో పార్టీ విధి విధానాలు, మ్యానిఫెస్టో తదితర విషయాలని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

# బీసీ యునైటెడ్ ఫ్రంట్ సమావేశం



వినుకొండ, మేజర్‌న్యూస్
స్థానిక వెల్లటూరు రోడ్డులోని ఓ ప్రైవేట్ కార్యాలయంలో బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు వేముల శ్రీనివాసరావు పార్టీ నాయకులతో సమావేశమయ్యారు. బిసి యునైటెడ్ ఫ్రెంట్ పార్టీ సత్యసాయి జిల్లా అధ్యక్షులుగా, ధర్మవరం పార్టీ ఇన్చార్జిగా షేక్ . అయాజ్ ను నియమించి నియామక పత్రం అందజేసిన బీసీ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాసరావు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఐదు జిల్లాలకు ఇంచార్జ్ లను నియమించామని మిగిలిన జిల్లాలకు కూడా త్వరలో ఇంచార్జ్ లను ప్రకటిస్తామన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనారిటీ ల అభ్యున్నతికి బిసి యునైటెడ్ ఫ్రెంట్ పార్టీ పాటుపడుతుందని, వారి అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తామన్నారు.ఆర్థిక సంస్కరణ లోప్రతి కుటుంబాలకు ఆర్థిక వనరులు సమకూరేలా చేస్తామని, బీసీ యునైటెడ్ ఫ్రంట్ పార్టీ అధికారంలోకి వస్తే విద్య,వైద్యం ను పూర్తిగా ఉచితం చేస్తామన్నారు. అయితే తొలిసారిగా యువతను ప్రోత్సహిస్తున్నమని, ఈ రాష్ట్ర రాజకీయాలలో యువత ప్రాముఖ్యత ఎంతో అవసరమని అన్నారు. రాష్ట్రంలో 25 ఎంపీ అభ్యర్థులను 175 అసెంబ్లీ అభ్యర్థులను నియమించి రాష్ట్రవ్యాప్తంగా పోటీలో ఉంటామన్నారు. పార్టీ పెద్దలతో చర్చించి త్వరలో మేనిఫెస్టోను కూడా విడుదల చేయడం జరుగుతుందన్నారు.

## అన్ని దానాల కన్న రక్తదానం గొప్పది : జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ జాన్ సైదా



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
అన్ని దానాల కన్నా రక్త దానం చాలా గొప్పదని జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా అన్నారు. స్థానిక ఎస్ఎంఎస్ గార్డెన్ లో ఆదివారం దిల్ సే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో రక్తదానం పట్ల అవగాహన పెంచటానికి రక్తదాన శిబిరాలు చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరు రక్తదాతగా మారి రక్తం కొరత లేని సమాజం కొరకు కృషి చేయడం మనందరి బాధ్యత అని జాన్ సైదా తెలిపారు. ఇందులో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న దిల్ సే ఫౌండేషన్ కు 20 వేల రూపాయలు నగదు అందజేసారు. అనంతరం దిల్ సే ఫౌండేషన్ సభ్యుడు రహమాన్ పుట్టినరోజు కేక్ కట్ చేశారు. అలాగే రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట కౌన్సిలర్ జాలది సుబ్బారావు, పోతవరం సర్పంచ్ భాషా మేస్త్రి , కరిముల్లా , కరీం, జిలాని , బాజీ , లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21 నుండి ప్రజా పోరు: మేడ రమేష్



వినుకొండ, మేజర్‌న్యూస్
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి యొక్క ఆదేశానుసారం ఈ రాష్ట్రంలో ఈనెల 21వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ప్రజా పోరు కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. దానిలో భాగంగా వినుకొండ నియోజకవర్గం లో కూడా ప్రజా పోరు కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహిస్తున్నాం . కార్యక్రమం జనవరి 21వ తేదీ సేవల మండలం కనమర్ల పూడి విలేజ్ లో ఉదయం ఏడు గంటలకు ఆంజనేయ స్వామి దేవాలయం లోపూజలు నిర్వహించి అనంతరం సేవాలాపురం మండలం మొత్తం కార్యక్రమం జరుగుతుంది ఈనెల 22 23 తేదీల్లో ఈపూరు మండలం 24 25 తేదీల్లో వినుకొండ రూరల్ మండలం 26 27 తేదీల్లో నూజెండ్ల మండలం 28 29 తేదీల్లో బొల్లాపల్లి మండలం లో మేము ఇచ్చిన రూట్ మ్యాప్ ప్రకారం ఆయా గ్రామాల్లో ప్రచార రథం పై నుండి సభలు నిర్వహిస్తాము ఈ సందర్భంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వం చేపట్టినటువంటి పథకాలు వివరిస్తూ ఏ గ్రామంలో ఎంతమంది లబ్దిదారులు ఉన్నారు ఎంత డబ్బు విడుదలైంది ఆ విషయాలను వివరిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వాగ్దానం ఇచ్చి చేయనటువంటి పనులను ప్రజలకు గుర్తు చేస్తూ వారి అవినీతి అక్రమాలపై ప్రజలకు తెలియజేస్తామని ఈరోజు జరిగిన విలేకరుల సమావేశం లో పల్నాడు జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి మేడం రమేష్ పేర్కొన్నారు ఆయా గ్రామాల్లో ప్రజా పోరు సభలకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు అలాగే పట్టణంలోని మిద్ది బావి దగ్గర ఇచ్చిన స్థలాలలో దొంగ పట్టాలు తయారుచేసి ప్రతిరోజు గొడవలు జరుగుతున్న రెవెన్యూ అధికారులు పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు దీనిపై గతంలో జిల్లా కలెక్టర్ గారికి జాయింట్ కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయగా ఎమ్మార్వో తో వినుకొండలో దొంగ పట్టాల పరిశ్రమ ఉన్నట్టుంది తక్షణమే వారిపై పోలీస్ స్టేషన్లో కేసు పెట్టి ఈ దొంగ పట్టాలు తయారు చేసే వారిని పట్టుకోవాలని చెప్పినా ఈరోజు వరకుకూడా అధికారులు చర్యలు తీసుకున్నందున త్వరలో మిద్ది బావి లబ్దిదారులతో కలిసి ఎమ్మార్వో ఆఫీస్ ముందు త్వరలో ధర్నా చేయాలని నిర్ణయించాము . కార్యక్రమంలో పల్నాడు జిల్లా బిజెపి కార్యదర్శి గొడవర్తి సుజాత జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎండ్లూరి వీరయ్య జిల్లా ఎస్సీ మోర్చ కార్యదర్శి మంద రామారావు నియోజకవర్గ ప్రజా పోరు కన్వీనర్ గట్టుపల్లి శ్రీనివాసరావు ఈపూరు సేవలా పురం మండలాల బిజెపి అధ్యక్షులు వేమా కొం డలు, పూరీటి పేరయ్య బొల్లాపల్లి మండల బిజెపి కార్యదర్శి ఆవుల శ్రీనివాసరావు పట్టణ బిజెపి ప్రధా న కార్యదర్శి సుధాకర్ పట్టణ బిజెపి ఉపాధ్యక్షులు సుధా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలి

(మొదటి పేజీ తరువాయి)

కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో 67శాతం రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించారు. అంటే సరైన పోషకాహారం అందక బాలికలు ఈ విధంగా రక్తహీనతకు గురవుతున్నారు. పల్నాడు జిల్లాలో బాలికల్లో 17 శాతం రక్తహీనత వృద్ధిని సాధించామని గొప్పలు చెప్పుకుంటున్న జిల్లా అధికారులు ఒకసారి క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వచ్చే ఎన్నికల ఖర్చులతో నేతల్లో టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

అమ్ముకుని అవినీతి వీరే దారి చూపెడుతోన్న నేపథ్యంలో రాజకీయులు లంచాలు తీసుకుంటున్నారన్న వ్యాఖ్యలు ఏమేరకు న్యాయమో ఓటర్లే ఆలోచించాలి.ఓటుకు డబ్బు తీసుకున్న వ్యక్తులు ప్రశ్నించే హక్కును కూడా కోల్పోతారన్న నగ్న సత్యాన్ని కూడా తెలుసుకోవాలి.

**2019 కంటే వచ్చే ఎన్నికలలో అధిక వ్యయం:**

2019లో ఓటుకు రూ.1500 చొప్పున నేతలు పంపిణీ చేశారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో వచ్చే ఎన్నికలలో ఓటుకు రూ.2 వేలు చొప్పున ఇవ్వఆల్సి ఉంటుందని ముందుగానే ప్రణాళికలు సిద్దం చేసుకుంటున్నారు. పార్టీలు కూడా వచ్చే ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న నేపథ్యంలో ఎక్కడ కూడా డబ్బుకు వెనుకాడకుండా ఉండాలని చెపుతూ ఎన్నకలకు సంబంధించి ఒక్కఒక్క అభ్యర్ధి రూ.50 కోట్లు ఉంటేనే టిక్కెటు అడగాలని ముందుగానే షరతు పెడుతున్నట్లు ఆరోపణలు వెళ్ళువెత్తు తున్నాయి. ఆప్రకారంగానే టిక్కెట్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో నియోజకవర్గంలో ఒక పార్టీ అభ్యర్ధి రూ.35 కోట్లు వ్యయం చేస్తే ప్రత్యర్ధి పార్టీ అభ్యర్ధి అంతకు తగ్గకుండా ఖర్చు పెట్టాలి లేదంటే వెనుకబడి పోతీమన్న భావనరలో తాహతుకు మించి ఖర్చు చేశారు. అదే విధంగా వచ్చే ఎన్నికలు కూడా అదే విధంగా ఉండబోతున్నఆయి. వచ్చే సార్వత్రిక ఎన్నికలు లా హాట్‌గురూ..అనే పంథాలో నడుస్తున్నాయి. ప్రధాన పార్టీలకు చావో రేవో అనే విధంగా ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న తరుణంలో గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గం స్థాయి వరకు వివిధ స్థాయిలలో ఖర్చు చేస్తూనే ఉండాలి.గ్రమ స్థాయి లీడరు నుంచి నియోజకవర్గం స్థాయి లీడరు వరకు వివిధ ఖర్చులకు సంబంధించి ప్రతి రోజు అభ్యర్ధులు ఇస్తూనే ఉండాలి. బూతు స్థాయి లీడర్లకు కూడా ఖర్చుల నిమిత్తం ఇవ్వఆల్సిందే. ఇందులో కొందరికి గిఫ్టులు కూడా పంపిణీ చేయాలి. అదే విధంగా పార్టీలో ఇంటింటి ప్రారం చేయ నిమిత్తం వారికి కూడా రోజు వారీ చెల్లించాల్సిందే. వారి బిర్యాని ఖర్చులతో పాటుగా3 మందుకు కూడా ఖర్చులు ఇవ్వాల్సిందే.ప్రత్యర్ధి పార్టీకీ సంబంధించిన ఎవరైనా కోవర్టులు ఉంటే వారికి భారీ నజరానాలు అందించాల్సిందే. ఒకటి కాదు ..రెండు కాదు. తమ లీడర్లలో ఎవరైన అలిగితే వారిని సముదాయించడానికి వారికి పదవులు,డబ్బు తాయితాలు ఇవ్వాల్సిందే.నియమోజకవర్గంలో ఎంత మంది ఓటర్లు ఉన్నారో ఏరియాలను బట్టి వారికి ఓటుకు రేటు కట్టి ఇవ్వఆల్సిందే. ఇన్ని ఎత్తుఉ అయితే ఎన్నికల రోజు అయ్యో ఖర్చు కూడా అధికంగానే ఉంటుంది.ఒక పార్టీ విషయానికి వస్తే, ప్రచారం చేసే టప్పుడు జరిగే తంతు మామూలుగా ఉండదు. సభలు, సమావేశాలు చేసినప్పుడు ఒక్కరోజే 20 నుంచి 30 లక్షలు వ్యయం అవుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు.

**నేతల్లో ఎన్నికల ఖర్చుపై టెన్షన్ టెన్షన్:**

రానున్న ఎన్నికలకు సంబంధించి అయ్యే ఖర్చులకు సంబంధించి ఇప్పటి నుంచే నేతల్లో టెన్షన్ మొదలైనట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో సుమారు రూ.50 నుంచి 60 కోట్లు ఖర్చు అవ్వచ్చన్న భావనలో సర్వత్రి వ్యక్తమవుతోంది.ఎన్నకల కమీషన్ నిబంధనలప్రకారం ఎలా ఉన్నా అంతర్గత ఖర్చులు మాత్రం కోట్ల రూపాయలలో అయ్యే అవకాశం ఉంది. దీంతో ప్రధాన పార్టీలలో అభ్యర్ధులు ఒక వైపు ఖర్చును చూసి ఆందోళన చెందుతున్నా..రాజకీయంలో రాణించాలంటే తప్పదు అన్న భావన వ్యక్తమవుతోంది. కొన్ని నియోజవర్గాలలో వాటిని తిరిగి సంపాదించుకునే అవకాశం ఉన్నా...కొన్ని నియోజకవర్గాలలో అందులో సగం కూడా వచ్చే అవకాశం ఉండదు. దీంతో ఆయా నియోజకవర్గఆలలోని అభ్యర్ధులు, నేతలు టెన్షన్ పడుతున్నారు.

## విద్యార్థులను పరామర్శించిన సీపీఐ నాయకులు



**గుంటూరు, మేజర్ న్యూస్ :** డయేరియాతో ఇబ్బంది పడుతూ గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను సిపిఐ జాతీయకార్యదర్శి కె.నారాయణ ఆదివారం పరామర్శించారు. రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ,రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, జిల్లా కార్యవర్గ సభ్యులు మేడా హనుమంత రావు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జంగాల చైతన్య, షేక్ వలి, జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ, నగర కార్యదర్శి బండారపు యస్వంత్ తదితరులు పరామర్శించారు.

## వారంలోగా తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం



### ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

**పిడుగురాళ్ల రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణ శివారు కొండమోడు లోని పులిచింతల పునరావాస కేంద్రంలో నిర్మించిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఇక్కడికి వచ్చినప్పుడు మీ సమస్యలను మాకు చెప్పారన్నారు.ఆరోజు ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు పట్టణంలోని పురపాలక సంఘంలో కలిపామని, తద్వారా పింఛన్లు, ప్రభుత్వ పథకాలు అన్ని వాలంటీర్ వ్యవస్థ ద్వారా మీ ముందుకే వచ్చాయన్నారు.అలాగే ఇళ్లకు రిజిస్ట్రేషన్ల విషయంలో మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్లు చేయించుతామన్న మాట ప్రకారం ఈరోజు ఉచిత రిజిస్ట్రేషన్లు చేస్తున్నా మన్నారు. మీరు మీ వారసులు ఎవరైనా రాబోయే రోజుల్లో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ద్వారా ఈ భూములకు విలువ రేటు పెరుగుతుందన్నారు. అలాగే ఇక్కడ నుండి పిడుగురాళ్ల పట్టణానికి వెళ్లడానికి చుట్టూ తిరిగి వెళ్లే పరిస్థితి ఉండడంతో అండర్ బ్రిడ్జి నిర్మాణం కూడా రాబోయే ఆరు నెలల్లో పూర్తవుతుందన్నారు. అలాగే బ్యాంకుల్లో రుణ సదుపాయం పొందుటకు,అత్యవసర పరిస్థితులు తెలిపారు. అందుకని మీ స్థలాలను అమ్ముకోవద్దని భవిష్యత్తులో ఇక్కడి స్థలాలు మంచి ఉపయోగకరంగా ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.రాబోయే పది రోజుల్లోనే మంచినీటి బోరు వేయించి త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తానని,మీరు కోరిన విధంగా స్మశాన స్థలంలో మంచినీటి బోరు కూడా వేయించుతామని స్థానికులకు హామీ ఇచ్చారు.అలాగే సమీపంలో ఉన్న రాజన్న కాలనీలో కూడా నెల రోజుల లోపు లబ్ధిదారులందరికీ పట్టాలు పంపిణీ చేస్తామన్నారు.త్వరలోనే కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన "కన్నా"



**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా, సత్తెనపల్లి నియోజకవర్గం, సత్తెనపల్లి రూరల్ మండలం నందిగామ గ్రామంలో చందా వారి వివాహ మహోత్సవానికి మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ హాజరై నూతన వధూవరులు శ్రీనివాస్, తేజస్విని లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల సాంబయ్య, ఆళ్ల అమరేశ్వర రావు, కొల్లా రమేష్, తాతినేని రంగ, కోదారి శివ, పాతూరి అమరేశ్వర రావు, ఆళ్ల కోటేశ్వరరావు, పాతూరి అచ్చయ్య, ఆళ్ళ సీతయ్య, సొంటినేని మార్కండేయులు, పాతూరి బాలకృష్ణ, కంచెటి తిరుపతిరావు, గ్రామ నాయకులు నియోజకవర్గ నాయకులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. కాగా సత్తెనపల్లి పట్టణం నందు గడ్డం వారి నూతన వస్త్ర వేడుకకు హాజరై చిన్నారులు పవిత్ర, పునీత్ లను కన్నా లక్ష్మి నారాయణ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో యెల్లినేడి రామస్వామి, వెంకట్రావు, దరువురి నాగేశ్వరరావు, పూజుల వెంకట కోటయ్య, సత్తెనపల్లి పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో సత్తా చాటిన చలాది సతీష్

- సిల్వర్ పథకాలు సాధించిన చలాది సతీష్
- సతీష్‌ను శాలువాతో సత్కరించిన ఇట్టా భాస్కర్, దారా దాసు



**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్స్ సాధించిన చలాది సతీష్‌కి సీతానగరంలో స్థానికులు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన అభినందన సభలో టిడిపి మంగళగిరి నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి ధారా దాసు, చలాది సతీష్‌ని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్, దాసు మాట్లాడుతూ అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలలో సిల్వర్ మెడల్స్ సాధించడం అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని మన రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. త్వరలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి సతీష్ ని అభినందించడం జరుగుతుందని తెలిపారు. సతీష్ మాట్లాడుతూ అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీలో సిల్వర్ మెడల్స్ సాధించడం జరిగిందని ఈ స్థాయికి రావడానికి కుటుంబ సభ్యుల సహకారం ఉందని తెలిపారు. నా గోల్ ఒలంపిక్స్ అని సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పూర్ణచంద్రరావు, కృష్ణకుమారి,దమయంతి, కోచ్ హేమంత్ రెడ్డి, చలమాల శెట్టి సత్యనారాయణ, మోహన్ రావు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బడ్డీ కొట్టు అందజేసిన వల్లభనేని వెంకట్రావు




**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు సహకారంతో ఆదివారం చిరు వ్యాపారి తొత్తుక సుధారాణికి బడ్డీ కొట్టును అందజేశారు. చిరు వ్యాపారం నిమిత్తం బడ్డీ కొట్టును అందజేసిన నారా లోకేష్‌కి వెంకట్రావుకి ధన్యవాదాలు తెలుపుతున్నానని సుధారాణి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాతూరు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు అరవపల్లి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యార్థి కమిటీ మెంబర్‌గా బాలాజీ

**గురజాల, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా విద్యార్థి విభాగ కమిటీ నెంబర్లను ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసింది. ఇందులో గురజాల పట్టణానికి చెందిన ఐ. బాలాజీ కమిటీ నెంబర్ గా నియమించారు.



## రక్తదానం చేయండి ప్రాణదాతలుగా నిలవండి: మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట ,మేజర్‌న్యూస్

మనం దానం చేసే రక్తంలో ప్రతిబొట్టు మరొకరి జీవనరేఖగా వారి ప్రాణాలు నిలబెడుతుందనే విషయాన్ని గుర్తించాలన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రక్తదానం, ప్లాస్మాదానం అంటే ఆపదలో ఉన్నవారికి పునర్జన్మనివ్వడమే అనే అవగాహన అందరిలో పెరగాల్సిన అవసరం ఉందన్నారు. అందు కే ఎదుటివారికి మనం ఇవ్వదగిన బహుమతుల్లో అత్యంత విలువైనది రక్తదానమే అనే చైతన్యం పెంచాలన్నారు. ఆదివారం పట్టణంలో దిల్‌సే ఫౌండేషన్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానం చేసిన రక్తదాతలను, దిల్‌సే ఫౌండేషన్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినంది ంచారు. అపోహలు వీడి యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి అండగా నిలవాలన్నారు. అదే సమయంలో ఆ కార్యక్రమానికి సరైన వేదికలనే ఎంచుకుంటూ బాధ్యతగా ఉండాలన్నారు. దిల్‌సే ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి విశేష స్పందన రావడం అభినందనీయమన్నారు. కడపకు చెందిన 10 రూపాయల వైద్యురాలు నూరి పర్వీన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. బడుగు బలహీనవర్గాలకు నాణ్యమైన వైద్య సాయం అందిస్తున్న పర్వీన్‌ను ప్రత్తిపాటి అభినందించారు. యువవైద్యులు పర్వీన్ తరహా తమవంతుగా పేదలపట్ల బాధ్యతగా ఉంటే ఎంతోమందికి ప్రయోజనం కలుగుతుందని ప్రత్తిపాటి సూచించారు.

## కడియాల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట పట్టణంలో స్థానిక కడియాల హాస్పిటల్లో టీడీపీ రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ జన్మదిన వేడుకలకు పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు,నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు చేత కేక్ కట్ చేయించి వెంకటేశ్వరరావు కేకు తినిపిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు గోనుగుంట్ల కోటేశ్వరరావు,వేల్పుల సింహాద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య యాత్ర అనుభూతులను పంచుకున్న రామభక్తులు



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్

సత్తెనపల్లి రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ ఆధ్వర్యంలో అయోధ్య రామదర్శనం చేసుకొని వచ్చిన రామభక్తులను పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ కళ్యాణ మండపంనందు ఆదివారం అభినందించారు. ఈ సందర్బంగా రామభక్తులు తమ అయోధ్య యాత్ర అనుభూతులను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ నగర సంకీర్తన అధ్యక్షుడు అన్నం వెంకట రమణ, జేపీ ఎస్ శాస్త్రి, శింగరి మధుసూదన రావు, కట్టా శంకరరావు, పులిపాటి శ్రీరామ్మూర్తి, బదరీ, చుండూరు లక్ష్మీ, చలువాది హేమలత, కందకట్ల నాగేశ్వరావు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ప్రజలు మెచ్చారు

### ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



పెదకూరపాడు, మేజర్‌న్యూస్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమం, చేస్తున్న అభివృద్ధిని ప్రజలు మెచ్చుకుంటున్నారని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకరరావు అన్నారు. అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామానికి చెందిన 18 కుటుంబాల టీడీపీ ముఖ్య కార్యకర్తలు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు స్వయంగా కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ అందిస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఎంతోమంది వైఎస్సార్సీపీలో చేరుతున్నారన్నారు. గత ప్రభుత్వ పాలనకు, తమ ప్రభుత్వ పాలనకు తేడా తెలుసుకొని ప్రజలు సీఎం జగన్ గారి వెంట నడిచేందుకు సిద్ధమయ్యారన్నారు. గతంలో ఎన్నడూ జరగని విధంగా సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గ్రామానికి చేరుతున్నాయన్నారు. కార్యకర్తలకు ఎప్పుడు ఏ అవసరమొచ్చినా తాను అందుబాటులో ఉంటానని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో పెదకూరపాడు నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరిన వారిలో చింతపల్లి రవీంద్ర, రవీంద్రబాబు, చిన్నయ్య, వడ్డవల్లి బాలస్వామి, కొమ్మవరపు లూర్థయ్య , మన్నేపల్లి బాలస్వామి( డ్రైవర్) నీలగిరి పీటర్, శ్రీకాంత్, శౌరీలు, నూతక్కి అప్పారావు, కొమ్మవరపు మసలయ్య, పేరుపోగు ప్రసాద్, వడ్డవల్లి బాస్కర్ , నీలగిరి నాగేంద్రబాబు (చంటి), వడ్డవల్లి ప్రసాద్, చింతపల్లి సుధాకర్, పాలపర్తి సాంబయ్య, వడ్డవల్లి నాగేశ్వరరావు తదితరులున్నారు.

# జంగమహేశ్వరపాడు బాధితుల పరామర్శ




నరసరావుపేట, మేజర్‌న్యూస్

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణం లోని ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దుర్గి మండలం జంగమహేశ్వరపాడు గ్రామానికి చెందిన టీడీపీ బిసి సామాజిక బాధితులను ఆదివారం పరామర్శించి, వారికి ఆర్థిక సాయం అందించారు .జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గం జంగమహేశ్వరపాడులో మా టిడిపి కార్యకర్తల పై ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి తన మనుషుల చేత అతికిరాతకంగా దాడి చేపించారని, చివరికి పొలాలు, ఇల్లు వదిలి పెట్టి పక్క గ్రామాల్లో తల దాచుకుంటున్నా కానీ వారి పై దాడులు చూపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మవారికి పూజలు చేసుకోవడానికి వెళ్తే వెంటపడి దాడులు చేశారని, దాడి జరిగి మూడు రోజులు అవుతున్నా ఇంత వరకూ పోలీసులు స్పందించకపోవటం చూస్తుంటే మనం ప్రజాస్వా మ్యంలోనే ఉన్నామా అని అనిపిస్తుందన్నారు. గాయాల పాలైన మా కార్యకర్తలను పొలాల్లో నుండి పోలీసులు ఈడ్చుకుంటూ మరీ తీసుకెళ్లారని, వైసీపీ వర్గీయులు దాడి చేసి వీధుల్లో గర్వంగా తిరుగుతున్నారన్నారు. మా పై దాడులకు ప్రోత్సహిస్తున్న ఏ ఒక్క ప్రభుత్వ అధికారిని విడిచి పెట్టం అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మా కార్యకర్తలను వేధించిన పోలీసుల పై అదే పోలీస్ స్టేషన్లో కేసులు పెడతాం అని అన్నారు. పోలీస్ స్టేషన్ లో 307 కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారని, కానీ ఒక్క రోజులో నిందితులకు బెయిల్ ఎలా వచ్చిందని, వైసీపీ ప్రభుత్వంకి చారమాంకం పాడటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట ఇంచార్జ్ చదలవాడ అరవింద్ బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక వేల్పుల సింహాద్రి యాదవ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మీరావలి, నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వాసిరెడ్డి రవి, కడియం కోటి సుబ్బారావు, బండారుపల్లి విస్వేస్వరరావు, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తిరుమలకొండ నరసింహారావు, ఏనుగంటి భార్గవ్ సాయి, గాడిపర్తి సురేష్, జిపి. కుమార్, కొట్టా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# వరికపూడిసెలకు నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలి

### సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాదరావు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్

వెనుకబడిన పల్నాడు ప్రాంత రైతాంగానికి త్రాగునీరు సాగునీరు అందించి ఆదుకునేందుకు చేపట్టిన వరికపూడిశెల ప్రాజెక్టుకు నిధులు కేటాయించి వెంటనే పనులు ప్రారంభించాలని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని కొమెర వీరాస్వామి భవన్ లో ఆదివారం వామపక్ష పార్టీలు, వరికపూడిశల జలసాధన సమితి నాయకుల సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మారుతి వరప్రసాద్రరావు మాట్లాడుతూ దశాబ్దాలు గడుస్తున్నా వరికపూడిశెల ప్రాజెక్టు కేవలం శంకుస్థాపనలకే పరిమితమైందన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామన్న సీఎం జగన్మోహన్ రెడ్డి మొన్నటి బడ్జెట్లో ఒక రూపాయి కూడా కేటాయించకపోవడంపై సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు వెంటనే ప్రారంభించి మాట నిలబెట్టుకోవాలన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు హనుమంత రెడ్డి మాట్లాడుతూ పల్నాడు ప్రాంత అభివృద్ధి వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణంతోనే సాధ్యమన్నారు. వరికపూడి శెల ప్రాజెక్టు నిర్మాణంతో పల్నాడులోని వినుకొండ, గురజాల, మాచర్ల, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల పరిధిలోని లక్షలాది మంది ప్రజలకు త్రాగునీరు లక్ష పైబడి ఎకరాలు సాగునీటితో సస్యశ్యామలం కానుందన్నారు. అనంతరం జలసాధన సమితి నాయకులు అనంతరామిరెడ్డి, పల్నాడు శ్రీను, బత్తుల వీరయ్యలు మాట్లాడుతూ వెనుకబడిన పలనాడులోని రైతాంగాన్ని కేవలం ఓటు బ్యాంకులో గానే పాలకులు చూస్తున్నారన్నారు. నేటికీ వెల్దుర్తి మండలం నుండి ఎందరో శాసనసభ్యులుగా నియమితులై పాలకులుగా కొనసాగుతున్నా సొంత మండలంలో ఉన్న ప్రాజెక్టుపై సరైన దృష్టి సాధించకపోవడం బాధాకరమన్నారు. వేలాది రైతు కుటుంబాల జీవితాలతో ముడిపడి ఉన్న వరికపూడిశల ప్రాజెక్టుకు నిధులు కేటాయించకుండా కాలం గడపటం లో అర్థం లేదన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటనలు గుప్పించి ఓట్లు దండుకోవటం ఇక జరగని పని అని, ఎన్నికల కోడ్ కు ముందే నిధులు కేటాయించి ప్రాజెక్టు పనులు ప్రారంభించక పోతే సాధన సమితి తరపున మాచర్ల శాసనసభకు రానున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి సాధించుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికైనా పాలకుల్లో మార్పు లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేసేందుకు వెనుకాడేది లేదన్నారు. సమావేశంలో సిపిఐ టౌన్ సెక్రటరీ మిద్దెపోగు బాబురావు, జలసాధనా సమితి నాయకులు సుబ్బారావు, శివారెడ్డి పట్టణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి ఆరోగ్యం నయం చేయడమంటే ఆ కుటుంబాన్ని కాపాడినట్లే: ప్రత్తిపాటి

## ప్రత్తిపాటి ఫౌండేషన్ ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ ఆపదలో ఉన్న ఒకరి ఆరోగ్యాన్ని నయం చేయడమంటే ఆ కుటుంబం మొత్తాన్ని కాపాడినట్లేనని ఆ సంతృప్తి కోసమే ఎన్నో ఏళ్లుగా ఉచితవైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. ఆదివారం ప్రత్తిపాటి గార్డెన్స్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన35వ ఉచిత మెగా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. విజయవాడ సెంటినీ ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని ప్రత్తిపాటి పుల్లారావు స్వయంగా ప్రారంభించారు. గుండె, థైరాయిడ్, కిడ్నీలు, జీర్ణాశయం, క్యాన్సర్ సంబంధిత జబ్బులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. నియోజకవర్గంతో పాటు పలు ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య శిబిరాల్లో ముందస్తు వైద్య పరీక్షలు చేయించుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ అవుతుందని తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు. ప్రజల సంక్షేమం, ఉన్నతి లక్ష్యంగా ప్రత్తిపాటి ఫౌండేషన్ సేవలందిస్తోందన్నారు. ఒకేరోజు పలు రకాల వైద్య సేవలను ఈ శిబిరం ద్వారా అందించామన్నారు.

## విజయభాస్కర్‌కు సత్కారం



నరసరావుపేట మేజర్‌న్యూస్

తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పై తెలంగాణ కళాకారుల బృందం పాట రచించి గానం చేశారు.గానం చేసిన బృందాన్ని నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-చార్జ్ చదలవాడ అరవింద బాబు ఆదివారం పార్టీ కార్యాలయానికి పిలిపించి పాట పాడిన విజయభాస్కర్ బృందాన్ని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేల్పుల సింహాద్రి యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ" పేరిట అరవిందబాబు నరసరావుపేట ప్రజలకు నిత్యం వివరిస్తున్నారని సింహాద్రి యాదవ్ పేర్కొన్నారు.సైకో పాలన దోపిడిని ప్రజలకు తెలిపే సైకిల్ పాలన వస్తే ప్రజలకు అందించే సంక్షేమం గురించి వివరిస్తూ ప్రజలను చైతన్య పరుస్తూ టీడీపీని గెలిపించాలని ప్రజలను కోరుతున్నారన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకు పోయేందుకు తెలంగాణ కవులు బృందం గానం చేసిన పాటలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని టీడీపీ నాయకులు తెలిపారు. అరవింద బాబు ప్రజాసంక్షేమం కోసం పాటుపడే విధానం, అవినీతి, అక్రమాలపై చేసే అలుపెరుగని పోరాటం ప్రజలు గమనిస్తున్నారని అరవింద బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించడానికి నరసరావుపేట ఓటర్లు సిద్ధంగా ఉన్నారని టీడీపీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు,మాజీ ఎంపీపీ కడియం కోటి సుబ్బారావు, సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి గూడూరు శేఖర్,రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జల్లిపల్లి శేషమ్మ,శారదా తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ-జనసేన ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యం



నూజెండ్ల మేజర్ న్యూస్:-మండలంలోని పాత నాగిరెడ్డిపల్లి గ్రామంలో జనంలోకి జనసేన-టీడీపీ కార్యక్రమాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కొంజేటి నాగశ్రీను నూజెండ్ల మండలం ఉపాధ్యక్షుడు పసుపులేటి రజబాబు అధ్యక్షతన జరిగింది. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి ఉమ్మడి మిని మానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. పాత నాగిరెడ్డిపల్లి లో గ్రామ సమక్షంలో జనసేన పార్టీ గ్రామ కమిటీ నాగ శీను చేతుల మీదగా నియామక పత్రాలు అందజేశారు. అదేవిధంగా వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతి,అక్రమాలు గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగ శ్రీను మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో జనసేన - తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి విజయానికి ప్రజలంతా సహకరించాలని కోరారు.రాష్ట్రంలో కూడా జనసేన - తెలుగుదేశం పార్టీలు కలయికను ప్రజలు స్వాగతిస్తున్నారు కాబట్టి ఈ ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుచుకొని ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ముఖ్య నాయకులు, నాగూర్, రామయ్య, శేషయ్య, సురేష్, మరియు జనసేన పార్టీ ముఖ్య నాయకులు పేరయ్య,లాలు,మీరావలి ,రామంజి ,దస్తగిరి, సైదులు, సుభాని ,మీరాబద్రి ,రఫీ, చిన్న సైదులు ,నవీన్ ,శాంతి బాబు, శివ, సైదా, వినుకొండ మండల అధ్యక్షుడు గండికోట మణికంఠ, మరియు పట్టణ మండల స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రౌండ్ టేబుల్ సమావేశం



నరసరావుపేట మేజర్ న్యూస్

నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నరసరావుపేటలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంఐఎం నాయకులు మస్తాన్వలి అధ్యక్ష వహించారు. ఆయన మాట్లాడుతూ దేశం లో సుమారు తలిదండ్రులు లేని ఆనాథలు 18కోట్ల మంది ఉన్నారని అన్నారు. వారికి ఎటువంటి గుర్తింపు కార్డులు లేవన్నారు. వారికి ఏ కులం చూపిస్తారు ఏ మతం చూపిస్తారో కేంద్ర ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు . అలాగే ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులు గా వచ్చిన మహమ్మద్ సమి మాట్లాడుతూ ఈ దేశం లో ఇప్పటివరకు ఎలాంటి ఆధార్ కాడ్ కూడా లేకుండా అలాగే రేషన్ కాడ్ కూడా లేకుండా అనేకమంది జీవిస్తున్నారు. అందులో ఒక ముస్లిం మాత్రమే కాదు అనేక కుల మతాల వారు వున్నారు అనేది గుర్తించుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు అలాగే అనంతపురం నుంచి వచ్చిన సామాజిక కార్యకర్త జాకిర్ గారు మాట్లాడుతూ రాముని పేరు చేపి అమాయకులపై దాడులు చేయటం ఆ రాముడికే అవమానం అని అన్నారు. రామరాజ్యం అంటే ఇదేనా అని అన్నారు. ఈ కార్యక్రమం జై భీమ్ భారత్ పార్టీ నాయకులు , బి.ఎస్.పి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మాలమహానాడు నాయకులు, ముస్లిం సంఘాలు, ఎస్టీ సంఘాలు, బీసీ సంఘాలు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, వైస్సార్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నందమూరి తారకరత్నకు ఘన నివాళి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్:

సత్తెనపల్లి పట్టణం రఘురాం నగర్ ప్రజా వేదిక నందు సినీ నటులు, తెలుగుదేశం పార్టీ నాయకులు నందమూరి తారకరత్న ప్రథమ వర్ధంతిలో మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని, తారకరత్న ఫోటోకి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం "కన్నా" క్యాంపు ఆఫీస్‌లో సత్తెనపల్లి రూరల్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడుగా పురం సుందరరావు ని నియమించినందుకు, కన్నా లక్ష్మీనారాయణకి కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల సాంబయ్య, ఆళ్ల అమరేశ్వరరావు, బత్తుల కృష్ణ, కట్టా రమేష్, గుంటూరు ఆశీర్వాదం, బొక్కా సంగీతరావు, పురం పెద్దఆదాం, కంచికచర్ల బాలకృష్ణ, తురిమెళ్ళ కోటేశ్వరరావు, నల్లబోతుల హనుమంతరావు, ఆ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నరసరావుపేట మేజర్ న్యూస్

పల్నాడు జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షులుగా నరసరావుపేటకు చెందిన ఎవి వేణు మాధవరావు, జనరల్ సెక్రెటరీగా సత్తనపల్లికి చెందిన ఆర్‌వి మల్లికార్జునరావు, కోశాధికారిగా చిలకలూరి పేటకు చెందిన కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులుగా నరసరావుపేటకు చెందిన కేపీ రంగారావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నరసరావుపేట లోని భువనచంద్ర టౌన్ హాల్లో జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథులుగా నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెమిస్ట్ డ్రగ్గిస్టు అసోసియేషన్ కు తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఇటీవల కెమిస్ట్ డ్రగ్గిస్ట్ జిల్లా కార్యాలయానికి జిల్లా కలెక్టర్ శివ శంకర్ సహకారంతో 6 సెంట్ల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. త్వరితగతిన జిల్లా కార్యాలయ భవన నిర్మాణం చేయాలని కోరారు. మెడికల్ రంగంలో అవినీతికి తావు లేకుండా పల్నాడు జిల్లా కమిటీ సేవాభావంతో వ్యాపారాలు నిర్వహిస్తున్నారని అన్నారు. గౌరవాధ్యక్షులు కేపీ రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వం మెడికల్ షాపులకు ఏసీలు పెట్టించాలనే నిర్బంధనను అమలు చేయమని చెబుతుందని అయితే దానికి అనుగుణంగా మెడికల్ షాపులకు డొమెస్టిక్ కరెంటు కనెక్షన్స్ ఇప్పించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రడ్డిని కోరారు . దానికి స్పందించిన ఎమ్మెల్యే తప్పనిసరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మీ సమస్య పరిష్కారం అయ్యేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీవీ రత్నం, సీమాంధ్ర డగ్గ డీలర్స్ అసోసియేషన్ ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ డి కృష్ణారెడ్డి పాల్గొని మాట్లాడారు. పల్నాడు జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా మాచర్ల కు చెందిన శివన్నారాయణ, దాచేపల్లి కి చెందిన మోహన్ రావు, చిలకలూరిపేటకు చెందిన సుధాకర్, పిడుగురాళ్ల కు చెందిన మోహనరావు, సత్తనపల్లి కి చెందిన సత్యనారాయణ, వినుకొండకు చెందిన కామేశ్వరరావు లు ఎన్నికయ్యారు.

**పోటీ పరీక్షల ప్రత్యేకం**

**APPSC, TSPSC Group-1, 2 DSC Police Exams**

# కరెంట్ అఫైర్స్

**1. ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ 2024 మస్కట్ఏది?**
1. బెంగాల్ టైగర్
2. మంచు చిరుత
3. హంగూల్
4. ఆర్కిటిక్ ఫాక్స్

**2. ఇటీవల వార్తల్లో చూసిన కరైవెట్టి పక్షుల అభయారణ్యం మరియు లాంగ్‌వుడ్ షోలా రిజర్వ్ ఫారెస్ట్ ఏ రాష్ట్రంలో ఉన్నాయి?**
1. తమిళనాడు
2. ఆంధ్రప్రదేశ్
3. గుజరాత్
4. కర్ణాటక

**3. ఇటీవల వార్తల్లో చూసిన 'మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్-AICTE ఇన్వెస్టర్ నెట్‌వర్క్' ప్రధాన లక్ష్యం ఏమిటి?**
1. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను అందించడం
2. విద్యా రంగాన్ని డిజిటలైజ్ చేయడం
3. ఎడ్యు-టెక్ ఆవిష్కర్తలకు మద్దతు పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం
4. విద్యార్థులకు యోగా విద్యను ప్రోత్సహించడం

**4. 2024-25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌లో అంచనా వేసిన మొత్తం వ్యయం ఎంత?**
1. రూ 47.66 లక్షల కోట్లు
2. రూ 33.56 లక్షల కోట్లు
3. రూ 48.20 లక్షల కోట్లు
4. రూ 45.15 లక్షల కోట్లు

**5. అంతరించిపోతున్న అటవీ గుడ్లగూబ, ఇటీవల ఏ టైగర్ రిజర్వ్‌లో కనిపించింది?**
1. పెంచ్ టైగర్ రిజర్వ్
2. మెల్ఘాట్ టైగర్ రిజర్వ్
3. బోర్ టైగర్ రిజర్వ్
4. వీరాంగన దుర్గావతి టైగర్ రిజర్వ్

**6. ఇటీవల, యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (UPI) చెల్లింపు వ్యవస్థను ఆమోదించిన మొదటి యూరోపియన్ దేశం ఏది?**
1. జర్మనీ
2. ఇటలీ
3. ఫ్రాన్స్
4. స్పెయిన్

**7. ఇటీవల వార్తల్లో కనిపించిన లాంటానా కమరా (లాంటానా) అంటే ఏమిటి, కింది వాటిలో దేనికి చెందినది?**
1. పుష్పించే మొక్క
2. సీతాకోకచిలుక
3. చేప
4. కప్ప


**8. అంతరిక్షంలో అత్యధిక సమయం గడిపినందుకు ఇటీవల ఏ రష్యన్ వ్యోమగామి రికార్డు సృష్టించారు?**
1. సెర్గీ క్రికలేవ్
2. యూరి మాలెంచెంకో
3. యెలెనా సెరోవా
4. ఒలెగ్ కోనోనెంకో

**9. ఇటీవల మరణించిన హాగే గింగోబ్ ఏ దేశానికి అధ్యక్షుడిగా ఉన్నారు?**
1. అంగోలా
2. బోట్స్వానా
3. జాంబియా
4. నమీబియా

**10. భారతదేశం యొక్క మొదటి డిజిటల్ నేషనల్ మ్యూజియం ఆఫ్ ఎపిగ్రఫీ' ఎక్కడ ప్రారంభించబడింది?**
1. హైదరాబాద్
2. బెంగళూరు
3. చెన్నై
4. జైపూర్

**11. ఇటీవల, దేశంలో మొట్టమొదటి దేశీయంగా రూపొందించిన 155 స్మార్ట్ మందుగుండు సామగ్రిని రూపొందించడానికి మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్‌తో ఏ ఇన్‌స్టిట్యూట్ సహకరించింది?**
1. కాన్పూర్
2. మద్రాస్
3. ఢిల్లీ
4. బాంబే




## ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ 2024 మస్కట్ ఏది..?

**12. 6వ 'ప్రపంచ ప్రభుత్వ శిఖరాగ్ర సదస్సు' ఎక్కడ జరుగుతోంది?**
1. దుబాయ్
2. పారిస్
3. బెల్జియం
4. అబుదాబి

**13. ఇటీవల వార్తల్లో కనిపిస్తున్న 'ముఖ్యమంత్రి వయోశ్రీ యోజన' ఏ రాష్ట్రం ద్వారా ప్రారంభించబడింది?**
1. కేరళ
2. గుజరాత్
3. మహారాష్ట్ర
4. ఉత్తర ప్రదేశ్

**14. వార్తల్లో కనిపించే వ్యాక్సిన్ సేఫ్టీ నెట్ (VSN), ఏ సంస్థ యొక్క చొరవ?**
1. UNICEF
2. WHO
3. UNFPA
4. UNDP

**15. ఇండియా ఎనర్జీ వీక్ 2024ను భారత ప్రధాని ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?**
1. గుజరాత్
2. రాజస్థాన్
3. మధ్యప్రదేశ్
4. గోవా

**16. మొబైల్ హెల్త్ (ఎం-హెల్త్) కార్యక్రమం అయిన కిల్కారి కార్యక్రమం ఇటీవల ఏ రాష్ట్రాల్లో ప్రారంభించబడింది?**
1. ఉత్తర ప్రదేశ్ మధ్యప్రదేశ్
2. బీహార్ , జార?ండ్
3. గుజరాత్ , మహారాష్ట్ర
4. రాజస్థాన్ , కర్ణాటక

**17. ఇటీవల వార్తల్లో చూసిన 'ప్యూర్ ఫర్ ష్యూర్' చొరవ కింది వాటిలో దేనికి సంబంధించినది?**
1. CNG
2. LPG
3 సౌర శక్తి
4 పవన శక్తి

**18. ఇటీవల, ఏ దేశం తన సరికొత్త అంటార్కిటిక్ పరిశోధనా కేంద్రమైన క్విన్లింగ్ సౌకర్యాన్ని ప్రారంభించింది?**
1. రష్యా
2. చైనా
3.USA
4. భారతదేశం

**19. సుగంధ ద్రవ్యాలు మరియు వంట మూలికలపై కోడెక్స్ కమిటీ (CCSCH) 7వ సెషన్ ఎక్కడ జరిగింది?**
1. కొచ్చి
2. తిరువనంతపురం
3. జైసల్మేర్
4. కచ్

**20. ఇటీవల వార్తల్లో కనిపించిన 'వ్యోమిత్ర' రోబోట్ ఏ అంతరిక్ష యాత్రతో సంబంధం కలిగి ఉంది?**
1. ఆదిత్య - L1
2. గగన్‌యాన్
3. చంద్రయాన్ 3
4. చంద్రయాన్ 2

**21. ప్రతిష్టాత్మక మహా గౌరవ్ అవార్డు 2024 ఎవరికి లభించింది?**
1. నిఖిల్ ముకుంద్ వాఘ్
2. నాగరాజ్ మంజులే
3. అల్ఫియా పఠాన్
4. విజయ్ సురాసే

**22. ఇటీవల వార్తల్లో పేర్కొన్న 'మనటీస్' అంటే ఏమిటి?**
1. పెద్ద జల క్షీరదాలు
2. ఆక్రమణ మొక్కలు
3. గ్రహశకలం
4. పురాతన నీటిపారుదల వ్యవస్థ

**23. వీట్ బ్లాస్ట్, ఇటీవల వార్తల్లో కనిపించింది, గోధుమ పంటకు వచ్చే వ్యాధి కింది వాటిలో దేని వల్ల వస్తుంది?**
1. ఫంగస్
2. బాక్టీరియా
3. హెల్మిన్త్స్
4. వైరస్

**24. బాల కార్మికులను రక్షించేందుకు ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం 'ఆపరేషన్ స్మైల్ ఎక్స్'ని ప్రారంభించింది?**
1. రాజస్థాన్
2. ఉత్తర ప్రదేశ్
3. తెలంగాణ
4. కర్ణాటక

**25. IEDSS పథకాన్ని అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఐదుగురు అధికారులను ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం సస్పెండ్ చేసింది?**
1. కర్ణాటక
2. మహారాష్ట్ర
3. గుజరాత్
4. ఉత్తర ప్రదేశ్

**జవాబులు :**
1)2, 2)1, 3)3, 4)1, 5)2, 6)3, 7)1, 8)4, 9)4, 10)1, 11)2, 12)1, 13)3, 14)2, 15)4, 16)3, 17)2, 18)2, 19)1, 20)2, 21)1, 22)1, 23)1, 24)3, 25)1



యన్.జగదీష్,
ఫ్యాకల్టీ, S.V.అకాడమీ,
తిరుపతి.

# 6100 పోస్టులతో డీఎస్సీ 2024 నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యోగార్థులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న డీఎస్సీ 2024 నోటిఫికేషన్ విడుదలైంది. ఈ డీఎస్సీ నోటిఫికేషన్‌లోని మొత్తం 6100 పోస్టుల్లో 2,299 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 2,280 ఎస్జీటీ పోస్టులు, 1,264 టీజీటీ పోస్టులు, 215 పీజీటీ పోస్టులు, 42 ప్రిన్సిపాల్ పోస్టులు ఉన్నాయి.

**ముఖ్య వివరాలు**

- ఫిబ్రవరి 12వ తేదీ నుంచి ఏపీ డీఎస్సీ 2024 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం అవుతుంది. అర్హత ఉన్న అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో ఫిబ్రవరి 22వ తేదీ వరకు అప్లయ్ చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మార్చి 5 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
- మార్చి 15 నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో డీఎస్సీ పరీక్షలు నిర్వహించనున్నారు.
- సెషన్ 1 ఉదయం 9.30గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకుబీ సెషన్ 2 పరీక్ష మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉంటుంది.
- మార్చి 31న ప్రాథమిక కీ విడుదల చేస్తారు. ఏప్రిల్ 1వ తేదీన కీ పై అభ్యంతరాల స్వీకరణ ఉంటుంది. ఆ వెంటనే ఏప్రిల్ 2వ తేదీన ఫైనల్ కీ విడుదల చేస్తారు. ఏప్రిల్ 7వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు.
- ఈ డీఎస్సీలో ఎంపికైన వారికి జూన్ 8న పోస్టింగులు ఇవ్వనున్నారు.
- ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ టీసీఎస్‌తో ఒప్పందం కుదుర్చుకోనుంది.

**అర్హతలు:**

- పేపర్‌ను బట్టి ఇంటర్మీడియట్, బ్యాచిలర్స్ డిగ్రీ, మాస్టర్స్ డిగ్రీతో పాటు డీఈడీ/ బీఈడీ/ లాంగ్వేజ్ పండిట్ లేదా తత్సమాన ఉత్తీర్ణత ఉండాలి. 2023-24 విద్యాసంవత్సరం చివరి ఏడాది చదివే అభ్యర్థులూ అర్హులే. కమ్యూనిటీ వారీ ఉత్తీర్ణతా మార్కులు ఓసీ(జనరల్)- 60 శాతం మార్కులు ఆపైన, బీసీ-50 శాతం మార్కులు ఆపైన, ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్/ ఎక్స్‌సర్వీస్‌మెన్-40శాతం మార్కులు ఆపైన ఉండాలి.

**గరిష్ఠ వయోపరిమితి**

- జనరల్‌అభ్యర్థులకు 44 సంవత్సరాలు, ఎస్సీ.ఎస్టీ,బీసీ అభ్యర్థులకు 49సంవత్సరాలు,



- ట్రైన్డ్ గ్రాడ్యుఏట్ టీచర్ (టీజీటీ),పోస్టు గ్రాడ్యుఏట్ టీచర్(పీజీటీ)పోస్టులను జోనల్ స్థాయిలో భర్తీ చేస్తారు.
- ప్రిన్సిపల్ పోస్టులను రాష్ట్ర స్థాయిలో భర్తీ చేస్తారు.
- 2018 సిలబస్ ప్రకారమే డీఎస్సీ పరీక్షలు జరుగనున్నాయి. cse.apgov.in వెబ్‌సైట్‌లో వివరాలు ఉంచారు.

**అప్రెంటిస్‌షిప్ విధానం అమలు:**

- ఈసారి కొత్తగా 12ఏళ్ల క్రితం తొలగించిన అప్రెంటిస్‌షిప్ విధానాన్ని తీసుకురానున్నారు. రాత పరీక్షలో ఎంపికైన టీచర్లకు రెండేళ్లపాటు గౌరవవేతనానికి విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. రెండేళ్ల తర్వాత పూర్తిస్థాయి స్కేల్ వస్తుంది. ఈ అప్రెంటిస్ షిప్ సమయంలో ఎవరైనా ఏపీ ఉద్యోగుల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని ప్రభుత్వం భావిస్తే వారి అప్రెంటిస్‌షిప్ సమయాన్ని పెంచే అవకాశం ఉంటుంది. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది. అభ్యర్థులు దీనిని వ్యతిరేకిస్తున్నారు.

# GENERAL ENGLISH for All Competitive Exams

## VOCABULARY

### Science - Studies

| Study of …. | Science |
|---|---|
| Study of development of character | characterology |
| Study of properties of substances | chemistry |
| Beautifying the hands; art of manicure | chirocosmetics |
| Study of handwriting or penmanship | chirography |
| Study of the hands | chirology |
| The study of Medical science of feet | chiropody |
| Science of the geographic description of anything | chorology |
| The study of wealth; political economy | chrematistics |
| Study of biological rhythms | chronobiology |
| Study of precious metals | chrysology |
| The art of chasing metal | ciselure |
| Study of climate | climatology |
| Study of aging or individual decline after maturity | clinology |
| Study of manuscripts | codicology |
| Study of beetles and weevils | coleopterology |
| Study of comets | cometology |
| Study of shells | conchology |
| Study of pornography | coprology |
| Study of cosmetics | cosmetology |
| Study of the universe | cosmology |
| Study of the skull | craniology |
| Study of crime; criminals | criminology |
| Study of life under cold conditions | cryobiology |
| Study of codes | cryptology |
| Study of the inheritance of acquired characteristics | ctetology |
| Scientific study of dogs | cynology |
| Study of living cells | cytology |
| Study of rings | dactyliology |
| The study of fingerprints | dactylography |



| | |
|---|---|
| Study of sign language | dactylology |
| The collection and study of picture postcards | deltiology |
| Study of human behaviour | demology |
| Study of demons | demonology |
| Study of tree rings | dendrochronology |
| Study of trees | dendrology |
| The theory or study of moral obligation | deontology |
| The study of skin patterns and fingerprints | dermatoglyphics |
| Study of skin | dermatology |
| Study of ligaments | desmology |
| Study of devils | diabology |
| Art of making diagrams or drawings | diagraphics |
| Study of dialects | dialectology |
| Study of light refraction | dioptrics |
| science of deciphering ancient writings and texts | diplomatics |
| study of diplomats | diplomatology |
| The art of assaying | docimology |
| The study of doses | dosiology |
| Art of producing and staging dramatic works | dramaturgy |
| The study of racial degeneration | dysgenics |
| Study of purposeless organs | dysteleology |
| Study of church affairs | ecclesiology |
| Study of excretion | eccrinology |
| Study of environment | ecology |
| Study of material wealth economics Study of soils | edaphology |
| Study of ancient Egypt | Egyptology |
| Study of human settlement | Ekistics |
| Study of relations between electricity and chemicals | electrochemistry |
| Study of electricity | electrology |
| Study of static electricity | electrostatics |
| Study of embryos | embryology |
| Study of vomiting | emetology |
| The study of menstruation | emmenology |
| Study of local diseases | endemiology |
| Study of glands | endocrinology |
| Study of enigmas | enigmatology |
| Study of insects | entomology |
| Study of parasites that live inside larger organisms | entozoology |
| Study of enzymes | enzymology |
| Branch of medicine dealing with adolescence | ephebiatrics |
| Diseases; epidemics | epidemiology |
| Epilepsy | epileptology |
| Grounds of knowledge | epistemology |
| Deserts | eremology |
| Effects of work on humans | ergology |
| People at work | ergonomics |
| Freeing oneself from constraints | escapology |
| Death; final matters | eschatology |
| Origins of races or ethnic groups | ethnogeny |
| Cultures | ethnology |
| Comparative musical systems | ethnomusicology |
| Natural or biological character | ethology |

## CLOZE TEST

**In the following passage, some words have Abeen deleted. Read the passage carefully and select the most appropriate opiton to fill in each blank.**

I. Management like any other art can be learnt and developed. Management means managing all our ______ (1) money; material,machines and most importantly, manpower . Since we can maximise ______ (2) only through people they have to be treated well. ______ (3) is the key to man-management. People can be forced to work but they have to be motivated to work well. People can be motivated as much through ______ (4) for doing their best as through timely and brief reprimands for poor performance. In order to maximise production, a manager will have to be 'tough and nice', not 'nice and tough' because everyone needs not only to be praised but also ______ (5)

1. Select the most appropriate option to fill in blank number 1.
   (1) Characters
   (2) Resources (3) Activities
   (4) Features
2. Select the most appropriate option to fill in blank number 2.
   (1) complexity
   (2) richness (3) productivity
   (4) affection
3. Select the most appropriate option to fill in blank number 3.
   (1) Mindfulness
   (2) Observation (3) Motivation
   (4) Preservation
4. Select the most appropriate option to fill in blank number 4.
   (1) pampering (2) penalty
   (3) power (4) praise
5. Select the most appropriate option to fill in blank number 5.
   (1) emphasised
   (2) disappointed (3) reprimanded
   (4) commanded

**II.In the following passage, some words have been deleted. Read the passage carefully and select the most appropriate option to fill in each blank.**

One of the _______(1) that Elizabeth had to attend was ballet, and she loathed it. She would stuff ________(2) into her pink tut, and stare at her _________3) in the mirror and try to tell herself that she was not made for dance. But the truth was ______(4) for her to see. She was having two left feet. She ________(5) never be a ballet dancer.

1. Select the most appropriate option to fill in blank number 1.
   1) Seminars 2) lectures
   3) classes 4) Meetings
2. Select the most appropriate option to fill in blank number 1.
   1) Oneself
   2) himself 3) herself
   4) ourselves
3. Select the most appropriate option to fill in blank number 1.
   1) Photograph
   2) Sketch 3) Painting
   4) Image
4. Select the most appropriate option to fill in blank number 1.
   1) Their 2)There
   3) Therein 4) Here
5. Select the most appropriate option to fill in blank number 1.
   1) Ever 2) Would
   3) can't 4) Won't

**Answers**

I. 1) 2 2)3 3)3 4)4 5)3
II. 1) 3 2)3 3)4 4)2 5)2

KVR Sir, Director,
KVR English Academy
Dilsukh Nagar, Hyderabad
Cell 9391057113



# మోపురివారిపాలెంలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ

నరసరావుపేట మేజర్‌న్యూస్

నరసరావుపేట మండలం మోపురివారిపాలెం గ్రామంలో "బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ" పేరిట నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవింద బాబు టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. పర్యటనలో గడప గడపలోను అరవింద బాబుకు మహిళలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు.రాక్షసులను నమ్మి ఓటు వేసి తప్పు చేశామని వచ్చే ఎన్నికల్లో తప్పును సరి చేసు కుంటామని ప్రజలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అరవింద బాబు మాట్లాడుతూ వైసీపీ పాలనంత దోచుకోవడం, దాచుకోవడం అభివృద్ధి గురించి ప్రశ్నించిన వారిని హత్య చేయడం తప్ప మరేమీ లేదని వైసీపీ అధికారంలోకి వచ్చాక పల్నాడు జిల్లాలో నరమేధం జరిపా రని అరవింద బాబు ఆవేదన వ్యక్తం చేశారు.రాజకీయాలతో అభివృద్ధిని ఆటంకపరిచే వైసిపి కావాలో సంక్షేమంతో అభివృద్ధిని పరుగులు పెట్టించే టీడీపీ కావాలో ప్రజలు ఆలోచించాలన్నారు.ఐదేళ్ల వైసీపీ పాలనలో నరసరావుపేట అభివృద్ధికి చేసింది శూన్యమని తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప నేడు ఏ అభివృద్ధి జరిగిందో ప్రజలు ఆలోచించు కోవాలన్నారు.నరసరావుపేటను అభివృద్ధిలో అగ్రగామిగా నిలపాలంటే ఈ అవినీతిపరులను తరిమికొట్టి ఓటు అనే ఆయుధంతో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు.అభివృద్ధికి చంద్రబాబు ముని లాంటి వారిని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పట్టిన శని గ్రహం జగన్‌రెడ్డి అని ఆరోపిం చారు.అన్ని రంగాల అభివృద్ధి చెంది రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబును గెలిపించుకోవాలని చంద్రబాబు పాలనలో హత్య రాజకీయాలు ఉండవని కేవలం అభివృద్ధి నినాదం ఉంటుందని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమం లో టీడీపీ,జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### రూ.3.5 కోట్లతో మాదిపాడు - పులిచింతల డ్యామ్ రోడ్డు

# పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

పెదకూరపాడు మేజర్‌న్యూస్: అచ్చంపేట మండలం మాదిపాడు ప్రాంత ప్రజలు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న పులిచింతల డ్యామ్ వరకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరు శంకర రావు మాదిపాడు గ్రామంలో మాది పాడు నుంచి పులిచింతల డ్యామ్ వరకు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. NREGS నిధులు రూ.3.50 కోట్లు మంజూరు కావడంతో పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ.. మాది పాడు - పులిచింతల రోడ్డు వరకు పనులు త్వరలోనే పూర్తి చేయాలని సూచించారు. NREGS నిధులు కాబట్టి టెండర్లుతో పనిలేదని.. రెండ్రోజుల్లో పనులు ప్రారంభించి. వీలైనంత త్వరగా పూర్తి చేస్తామ న్నారు. ఈ రోడ్డు నిర్మాణంతో సమీప ప్రాంత ప్రజలకు తెలంగాణతో పాటు కృష్ణా జిల్లాకు ప్రయాణం సులభతరమవుతుందన్నారు. మాదిపాడు ప్రాంత అభివృద్ధికి తాను ఎంతో కృషి చేశానన్నారు. సత్తెమ్మ తల్లి ఆలయం అభివృద్ధి కోసం అటవీశాఖ అనుమతులు తెచ్చి పనులు చేశామన్నారు. కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తైతే.. అచ్చంపేట, క్రోసూరు ప్రాంతాల రూపురేఖలు మారిపోతాయన్నారు.తాను స్వలాభం కోసం రాజకీయాల్లోకి రాలేదని.. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. మంచి చేస్తున్న తనకు అండగా ఉండాలని ఆశీర్వదించాలని కోరారు.



# నియోజకవర్గంలో టిడిపి విజయ బావుటా ఎగురవేద్దాం: అర్తిమల్ల రమేష్

పెదకూరపాడు మేజర్‌న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గంలో తెదేపా జనసేన పొత్తుతో విజయ బావుటా ఎగురవేద్దా మని జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ అన్నారు. పెదకూరపాడు మండల జనసేన అధ్యక్షులు మల్లెల చలపతి రావు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో పార్టీ పటిష్టతపై చర్చించారు. వైకాపాను ఓడించడమే లక్ష్యంగా పని చేద్దా మని తీర్మానించారు. సమిష్టిగా పనిచేసి వైకాపా అరాచక పాలనకు చరమగీతం పాడుదాం అన్నారు. ప్రజాసంక్షేమం భావితరాల భవిష్యత్తు కోసం చంద్రబాబు పవన్‌కళ్యాణ్ కలిసి పనిచేస్తున్నారని తెలిపారు. వైకాపా ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి కలసి తీసుకెళ్దాం అని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైకాపాకు తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్ర మంలో అబ్బ రాజుపాలెం తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండవీటి ప్రసాదు, పెదకూరపాడు టీడీపీ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు భావన రాంబాబు, పాటిబండ్ల మైనార్టీ నాయకుడు మాబు, జనసేన మండల ప్రధాన కార్యదర్శి కందుల లక్ష్మీకాంత్ బ్రహ్మేశ్వరరావు ఉన్నారు.



# ప్రతి ఆరు నెలలకు రక్త పరీక్షలు చేయించుకోవడం మంచిది:కన్నా

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: సత్తెనపల్లి పట్టణం 5వ 6వ వార్డులో మాజీ మంత్రివర్యులు, సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఉచిత రక్త పరీక్షల శిబిరం నిర్వహించారు. షుగర్, క్రియా టిన్ రక్తపరీక్షలు పేదలకు ఉచితంగా అందించా లని ఉద్దేశంతో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని "కన్నా" ప్రారంభించి మాట్లాడుతూ చాలామందికి రక్త పరీక్షల మీద అవగాహన ఉండదని, శరీరంలో కొన్ని సమస్యలు ఉంటూనే ఉంటాయని వాటిని రక్త పరీక్షలతోనే కనుగొంటామని, ప్రతి ఆరు నెలలకు రక్తపరీక్షలు చేయించుకోవడం మంచిదన్నారు. ఇప్పటివరకు పట్టణంలో 500 వరకు రక్త పరీక్షలు చేసామని, 200 మందికి పైగా షుగర్ పేషెంట్లు, 56 మందికి పైగా కిడ్నీ సమస్యలు గుర్తించామని తెలియజేశారు. తొందరలోనే ఉచితంగా మందులు కూడా పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యెల్లినేడి రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పల్లె మార్కరాజు, మున్సిపల్ మాజీ వైస్- చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి నూర్‌భాషా జానీబాబు, వార్డు అధ్యక్షులు ప్రతిపాటి హరికృష్ణ, తోట అంబిక, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బందారు నాగరాజు, పట్టణ మహిళా అధ్యక్షురాలు యెల్లినేడి లక్ష్మీ తులసి, మాజీ కౌన్సిలర్ షేక్ జాను, నాయకులు షేక్ జానీ ఖాజావలి, దుగ్గినేని జగన్నాథం, షేక్ బాషా, షేక్ రహమతుల్లా, ఒర్సు అంకమ్మరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తిరిగి వైసిపి సొంత గూటికి చేరిన తాళ్ళచెరువు గ్రామస్తులు



పెదకూరపాడు మేజర్‌న్యూస్: టిడిపి వారు చెప్పిన మాయ మాటలు నమ్మి వైసీపీని వీడి టిడిపిలో చేరిన ఆరుగురు కార్యకర్తలు టిడిపి మాయ మాటలు తెలుసుకొని తిరిగి వైసిపి గూటికి చేరారు. అచ్చంపేట మండలం తాళ్ళచెరువు గ్రామానికి చెందిన తమ్మిశెట్టి రామాంజమ్మ, బత్తుల నాగేంద్రమ్మ, గుంజి మల్లేశ్వరి, వేముల నాగేంద్రమ్మ, సంపంగుల రమణ, మేళం కోటేశ్వరమ్మ, వీరితో పాటు కొత్తగా జాయినింగ్ అయినవారు వారు జగ్గా నాగరాజు, నవ్వులూరి పవన్ కళ్యాణ్, మాదిపాడు సుబ్బారావు. ఈరోజు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైసీపీలో చేరారు. టిడిపి చెప్పిన మాయమాటలు నమ్మి అటు వెళ్ళామని, ఈసారి అలాంటి పొరపాటు చేయమని వచ్చే ఎన్నికల్లో వైయస్సార్సీపీ గెలుపు కోసం కృషి చేస్తామని అన్నారు.

## టీడీపీలో నూతన చేరికలు

మాచర్ల, మేజర్ న్యూస్: మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని 28 29 వార్డులకు చెందిన గొట్టిపాళ్ల వంశస్థులు 60 కుటుంబాల వారు ఆదివారం తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వీరందరికీ జూలకంటి బ్రహ్మారెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ పుట్టి పెరిగిన ముస్లిం బజార్ లోని స్థితిగతుల గురించి నాకు అవగాహన ఉంది కుటుంబ పోషణ నిమిత్తం ముస్లిం కుటుంబ పెద్దలు ఎక్కువగా శ్రమిస్తూ ఉంటారని కొన్ని కట్టుబాట్లు వల్ల కుటుంబంలోని కొందరు మాత్రమే శ్రమిస్తూ ఉంటారని వారి జీవన విధానం మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని తెలిపారు. ముస్లింలకు తమ కుటుంబం ఎప్పటికీ కృతజ్ఞతా భావంతోనే ఉంటుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి పట్టణ అధ్యక్షులు కొమెరా దుర్గారావు పట్టణ తెలుగు యువత అధ్యక్షులు బాబు ఖాన్ నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు నాగూర్ భాష పట్టణ మైనార్టీ అధ్యక్షులు మైనా పార్టీ నాయకులు ఎనుముల కేశవరెడ్డి పంగులూరి పుల్లయ్య, గోగుల సీతారెడ్డి, మేకల దాసు, జబ్బార్, జానీ, బడే వలి, సెక్రటరీ గొట్టిపాళ్ళ సైదా, నాసిర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నివాళులు



నూజెండ్ల, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని నూజండ్ల మండలం లోని ముక్కెళ్ళపాడు గ్రామం నందు శింగంశెట్టి బాల గురునాథం మృతి చెందగా వారి పార్థివదేహాన్ని సందర్శించి వారికి ఘన నివాళు లర్పించిన వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు వారితో పాటు నియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.